నవ తెలంగాణ
మహబూబ్‌నగర్
1
శనివారం 12 ఆగస్టు 2023



ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం పట్ల హర్షం



మహబూబ్ నగర్ : ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినందుకు ఆల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం స్టేషన్ మసీదు ఆవరణలో శుక్రవారం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఆర్టీసీ విలీనం 2023 బిల్లును ప్రవేశపెట్టినందుకు. తెలంగాణ ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వ విలీనం చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ తమ సొసైటీ తరపున అప్పటి ప్రభుత్వాలకు మెయిల్ ద్వారా వినతి పత్రాలు పంపించామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి , కేటీఆర్ కు చాలాసార్లు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన ందుకు సంతోషంగా ఉందన్నారు. ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రహమాన్ సోఫీ ఆర్టీసీ ఉద్యోగు లకు ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేసినందుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మొహమ్మద్ యాకూబ్ , మౌలానా మొహమ్మద్ ముబారక్, మహమూద్. వసీం, అలీ, రహమాన్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఘన సన్మానం

మిడ్జిల్ : నూతన తహసీల్దార్ రాజు నాయక్ పదవి బాధ్యతలు శుక్రవారం చేపట్టారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీపీ సుదర్శన్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు రాజునాయక్ ను పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఇక్కడ ఇంచార్జి తహసీల్దారుగా ఉన్న రాజువరెడ్డి బదిలీ కావడంతో నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం తహసీల్దార్ రాజు నాయక్ మిడ్జిల్ కు బదిలీ అయినారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు బాలు , మండల నాయకులు వెంకట్ రెడ్డి, భాస్కర్ నాయక్ ,నిరంజన్,రఫీక్, భాస్కర్, మండల నాయకులు భీమ్‌రాజ్,జగన్‌గౌడ్,లక్ష్మణ్‌పవర్,తిరుపతినాయక్, అంజయ్య, నాగయ్య, రవీంద్రా,మల్లేష్,సురేష్ ,గోపాల్ ముదిరాజ్,మోహన్ బిర్లా,సతీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు పర్యావరణ అనుమతులు

- పాలమూరుకు తొలగిన అడ్డంకులు
- బీఆర్ఎస్ విజయమంటున్న మంత్రులు
- సంబరాల్లో మంత్రులు... విమర్శల్లో ప్రతిపక్షాలు
- ఆగస్టు చివరి కల్లా నీళ్లు వదిలే అవకాశం

ఆటుపోట్లను ఎదుర్కొని కోర్టు చిక్కులను అధిగమించి ఎట్టకేలకు పాలమూరు రంగారెడ్డికి పర్యావరణ అనుమతులు లభించాయి. జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేలు పర్యావరణ అనుమతులపై సంబరాలు జరుపుకుంటుంటే ప్రతిపక్షాలు మాత్రం పాలకుల వైఫల్యం వల్లే పాలమూరు ఎత్తిపోతల పథకం పనులు ఆలస్యంగా చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా ఆగస్టు చివరి నాటికి సాగునీరు అందించడానికి అధికారులు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం రిజర్వాయర్ల పనులు ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయి. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పరిధిలోని నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వెనా, ఉదండాపూర్ రిజర్వాయర్ల పనులు పూర్తయ్యాయి.పాలమూరు మొదటి ఫేజ్ లో భాగంగా నార్లాపూర్ దగ్గర టన్నెల్ సర్జిపుల్ అప్రోచ్ కెనాల్ పంపు హౌస్ పనులు పూర్తయ్యాయి. ట్రాన్స్‌ఫారాలు బిగించి విద్యుత్ కనెక్షన్ ఇస్తే మోటార్లు నడిచే అవకాశాలున్నాయి.

కాలేశ్వరానికి మించి సామర్థ్యం

కాళేశ్వరం పంపులను మించిన ఇక్కడ చేస్తున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పంపులు కాలేశ్వరం కంటే సామర్థ్యం గలవి. కాళేశ్వరం పంపుల సామర్థ్యం 139 మెగావాట్లు అయితే ...పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంపుల సామర్థ్యం 145 మెగావాట్లు, ఒక మోటరు ఒక లక్ష 96,500 హార్స్ పవర్స్ గల సామర్థ్యం గలదు.రోజుకు 2 టీఎంసీల నీళ్లు ఎత్తిపోసే విధంగా పనులు జరుగుతున్నాయి. నార్లాపూర్ అంజనగిరి రిజర్వాయర్ వద్ద 145







మెగావాట్ల సామర్థ్యం గల 10 పంపులు, రిజర్వాయర్ ఆనకట్ట పొడవు 11 కిలోమీటర్లు, ఎత్తు 60 మీటర్లు, 6.5 టీఎంసీల సామర్థ్యం గల పనులు చేస్తున్నారు. త్వరలో డ్రై రన్ కు సన్నాహాలు .. నెలాఖరుకు మొదటి పంపు ప్రారంభం చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో అత్యంత ఎత్తయిన రిజర్వాయర్ .. 85 శాతం పనులు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధమవుతుంది. ఏదుల వీరాంజనేయ ఆనకట్ట పొడవు 7.5 కిలోమీటర్లు, 6.55 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు.145 మెగావాట్ల సామర్థ్యం గల 10 పంపుల ఏదుల పంప్ హౌస్ లో ఉన్నాయి. 24 నెలల రికార్డు సమయంలో ఏదుల రిజర్వాయర్ నిర్మాణం పనులు పూర్తయ్యాయి. 1299 మంది ముంపు బాధితులను గుర్తించి రూ.205 కోట్ల పరిహారం అందజేశారు.50 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేశారు.వట్టెం వెంకటాద్రి రిజర్వాయర్ ఆనకట్ట పొడవు 15.23 కిలోమీటర్లు, లక్ష 39 వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు అందనున్నాయి .145 మెగావాట్ల సామర్థ్యం గల 10 పంపులతో వట్టెం పంప్ హౌస్ నిర్మాణం జరిగింది. కర్వేన ,కురుమూర్తి రాయ రిజర్వాయర్ సామర్థ్యం 19 టీఎంసీలు .. ఆనకట్ట పొడవు 15 కిలోమీటర్లు .. లక్ష 50 వేల ఆయకట్టు, కాలువ పొడవు 110 కిలోమీటర్లు ఉంది. ఉదండాపూర్ రిజర్వాయర్ ఆనకట్ట పొడవు 15.8 కిలోమీటర్లు, 16.03 టీఎంసీల సామర్థ్యం, 9.36 లక్షల ఎకరాల ఆయకట్టు ఖరారు చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలతో జిల్లా సస్యశ్యామలం కానున్నది.

తెలంగాణ సంకల్ప బలమే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తికి కారణం అయ్యింది. రాబోయే పదేళ్లలో పాలమూరు కోనసీమను మరిపిస్తుందనీ చెబుతున్నారు. హైదరాబాద్ నుంచి అలంపూర్ వరకు దారి పొడవునా పచ్చదనం పరుచుకుంటుంది. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రథమంగా మొదలుపెట్టిన పాలమూరు రంగారెడ్డి పథకం ఆలస్యానికి పాలకొలి కారణమని పక్షాలు అంటున్నాయి. ఒక పథకం ప్రకారం లిఫ్ట్ ను ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా మొదలుపెట్టాల్సి ఉండే అని ప్రతిపక్షాలు అంటున్నాయి.

పాలమూరు విజయోత్సవ సభను జయప్రదం చేయండి



పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతుల విజయోత్సవ సభలను జయప్రదం చేయాలి. ముఖ్యంగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని పాలమూరు ప్రాజెక్టు పట్టాలెక్కింది. విజయోత్సవ సభలో యావత్ జిల్లా ప్రజలు పాల్గొనాలి.

సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి

కొనసాగుతున్న స్కూల్ స్వీపర్ల సమ్మె



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని గత 47వ రోజులు కావస్తున్న ప్రభుత్వం పరిష్కరించడం లేదని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని ధర్నా చౌక్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. ప్రజా ఫ్రంట్ సమన్వయకర్త బుచ్చారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల స్కూల్ సీపర్లు రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు.నెలకు 1623, మరికొందరికి 4000 వేల రూపాయలు ఇస్తే కుటుంబం ఎలా గడుస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లకు నెలకు 27,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం దగ్గరకు వచ్చి వినతి పత్రం ఇచ్చారు. ఎన్నోసార్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు ఎర్రవల్లి దయాకర్ రావుకు, విద్యాశాఖ మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చిన మా సమస్యలు ఇంతవరకు పరిష్కరించలేదని తెలిపారు. అనంతరం జిల్లా గౌరవ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో ఆకలికితో ఎంతోమంది చనిపోయారని గుర్తుచేశారు. కార్యక్రమాల్లో రాష్ట్ర అధ్యక్షులు ఘటన, జిల్లా అధ్యక్షులు చంద్రాయుడు, కోశాధికారి బాలరాజు, యాదయ్య, శివమ్మ జయమ్మ, రత్నమ్మ లక్ష్మమ్మ, జిల్లా ఉపాధ్యక్షులునర్సింలు, మన్యమయ్య, పాండు, రామచంద్రయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

2వ ఏఎన్ఎంల మానవహారం

- 15 సంవత్సరాల సర్వీస్ గుర్తించి క్రమబద్ధీకరించండి



మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న తమను తక్షణమే క్రమబద్దీకరించాలని 2వ ఏఎన్ఎంలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ కార్యాలయం నుండి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ ఆరోగ్య శాఖలో అతి కీలకంగా పనిచేస్తున్న వారు 2వ ఏఎన్ఎం. లని వారు అన్నారు. ఇన్ని ఏళ్లుగా కేవలం కాంట్రాక్టు పద్ధతిలోని పని చేస్తున్నామని తెలిపారు. ప్రజలను రక్షిస్తూ ప్రభుత్వానికి ఎంతో గుర్తింపు ఇవ్వడంలో మా పని ఉంది దాని ఈ ప్రభుత్వం గుర్తించాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ వివిధ శాఖలలోని కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తుందన్నారు. అదే మాదిరిగా మమ్మల్ని క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండియర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జయమ్మ, రాధిక, రాణి, అలివేలు, నరసమ్మ ,మంజుల తదితరులు పాల్గొన్నారు.

సప్పగా సాగిన సర్వసభ్య సమావేశం.

- ఎంపీటీసీలకు. సర్పంచ్లకు ఇదే సమావేశం చివరి..
- ప్రజల్లో జీవన విధానం మార్పు వచ్చింది ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన.

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం 12 గంటలకు ఎంపీపీ కమల అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు.పదిన్నర గంటలకు జరగాల్సిన సమావేశం సుడిగాలి పర్యటన సందర్భంగా 12 గంటలకు ప్రారంభమైంది. ఈ సర్వసభ్య సమావేశానికి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ శాఖలకు చెందిన అధికారులతో సర్పంచులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. బాలానగర్ మండలం నుంచి జడ్చర్ల మండలం గంగాపూర్ రోడ్డు వరకు రూ. 56 కోట్ల రూపాయల విలువ చేసే బీటీ డబల్ రోడ్డు మంజూరు చేయడంతో హర్షం వ్యక్తం చేశారు .దాదాపు 20 గ్రామాల ప్రజలకు సౌకర్యం కలుగుతుందని అన్నారు .జడ్చర్ల నియోజకవర్గం లో దాదాపు 200 గిరిజన తండాలలో తాగునీటి సౌకర్యం మిషన్ భగీరథ కల్పించినట్లు ఆయన అన్నారు. మండల కేంద్రం నుండి ప్రతి గిరిజన తండాకు బీటీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. హరితహారం ద్వారా రోడ్ల ఇరుపక్కల చెట్లు పెంచడంతో నీడనిస్తున్నాయని ఆయన అన్నారు.ప్రస్తుతం గ్రామాల ప్రజలు మిషన్ భగీరథ నీళ్లే తాగాలని ఎమ్మెల్యే సూచించారు .ఆ నీటిలో ఎలాంటి కెమికల్ ఉండవని ప్రతి ఒక్కరు మిషన్ భగీరథ నీళ్ళు తాగాలన్నారు .గతంలో సర్పంచులకు తాగునీటి సమస్య పైన అనేక సమస్యలు వచ్చేవని నేడు మిషన్ భగీరథ తో ఎలాంటి సమస్య లేదని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి గ్రామంలో విద్యుత్ సమస్య ఉన్నదని బాలానగర్ సర్పంచ్ విజయలక్ష్మి గోపి నాయక్ రవి నాయక్ మహేష్ యాదవ్ తిరుపతి నాయకులు సమస్య విపరీతంగా ఉన్నదని సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికితేగా గ్రామాలలో సమస్య లేకుండా చూడాలని ఏఈని ఆదేశించారు. ఆర్ఎంపీ డాక్టర్ పెత్తనం రోజురోజుకు పెరిగిపోతుంది. ప్రస్తుతం ఆర్ఎంపీ డాక్టర్లు ఏదో ఒకటి చూదిమది ఇచ్చి వందల రూపాయలు రోగుల వద్ద లాక్కుంటున్నారని పలువురు సర్పంచులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు బాలానగర్లో 30 పడకల ఆసుపత్రి ఉన్నప్పటికీ అక్కడికి పేషెంట్లు వెళ్లడం లేదని ఆర్ఎంపీ డాక్టర్లని ఆశ్రయిస్తున్నారని పలువురు సర్పంచులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి జీసీఎస్ చైర్మన వాళ్లే నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని, ఎంపీడీవో కృష్ణారావు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకట చారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం



నవతెలంగాణ- బాలానగర్

ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు డీలర్లకు కమిషన్ పెంచడంతో శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ఉమ్మడి బాలానగర్ మండల డీలర్ల సంఘం మండల ప్రజా పరిషత్ సమావేశం మందిరం ఆవరణలో లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డీలర్ల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టిలో ఉందన్నారు. మీరు ఏమి నిరుత్సాహ పడవద్దని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వినియోగదారులకు సక్రమంగా సరుకులు అందజేయాలని ఆయన సూచించారు.

అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను : కౌన్సిలర్



నవతెలంగాణ- జడ్చర్ల

అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధి పద్మావతి కాలనీ ఫేస్ వన్ లో ఎనిమిది లక్షల రూపాయలతో సీసీ రోడ్డు వేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ఎమ్మెల్యే సహకారం తో మిగతా కాలనీ లో కూడా త్వరలోనే పూర్తి చేస్తానని తెలిపారు. మున్సిపాలిటీ పరిధి అన్ని వార్డులలో అభివృద్ధిలో ముందు నడిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ,కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు జరిమానాలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు పట్టణంలో పలుచోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. నలుగురు ద్విచక్ర వాహన చోదకులు పట్టుకొని శుక్రవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు లో హాజరుపరచగా జడ్జి .నిర్మల ఇద్దరికి 3000/-, ఒక్కరికి 2000/- చొప్పున నగదు జరిమానా, మరొక్కరికి 2000/- నగదు జరిమానా తోపాటు 2 రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. మొత్తం 10500/- నగదును కోర్టులో జమ చేశామన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ ని పాటించి వాహనాలు నడపాలన్నారు. నగదు జరిమానా, జైలు శిక్ష విధించడం వల్ల ప్రజలలో మార్పు వస్తుందన్నారు. ప్రజలు గమనించి పోలీసులకి సహకరించ గలరని వారు కోరారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్సులకు ధరఖాస్తుల చేసుకోవాలి

నవ తెలంగాణ- మిడ్జిల్

సిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ధరఖాస్తుల చేసుకోవాలని ఎంపీపీ సుదర్శన్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీపీ ఛాంబర్ లో ఉచిత లైసెన్స్ స్వీకరణ కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మండలంలో 18 ఏండ్లు నిండిన వారందరూ లైసెన్సుతిసుకోవాలన్నారు.మండలంలోని అన్ని గ్రామాల యువకులు ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లైసెన్స్ దరఖాస్ కోసం ఎంపీపీ చాంబర్లో అందజేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడుపాండుయాదవ్, వెంకట్ రెడ్డి, నిరంజన్,రఫీక్, మండల నాయకులు భీమ్ రాజ్,జగన్ గౌడ్,లక్ష్మణ్ పవర్,తిరుపతి నాయక్, మల్లేష్ ముదిరాజ్ అంజయ్య,నాగయ్య, రవీంద్రా, మల్లేష్,సురేష్ ,గోపాల్ ముదిరాజ్,మోహన్ బిర్లా,సతీష్ నాయక్ పాల్గొన్నారు.



సద్గురు ఆశయం చాలా గొప్పది

- ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామోత్సవ్ క్రీడా సంబురాలు
- పర్యటక శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సేవ్ సాయి నినాదంతో మట్టిని కాపాడడంలో సద్గురు ఎంతో కీలకమైన భూమిక పోషించారని... ఇప్పుడు గ్రామోత్సవ్ క్రీడా పోటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ఊతమిస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యటక శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా మైదానంలో గ్రామోత్సవ్ పేరిట ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను జాతీయ జెండా ఎగురవేసి మంత్రి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వాలీబాల్, త్రో బాల్ ఆడారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాల మూరు అంటేనే ఒకప్పుడు వలసల జిల్లాగా గుర్తింపు పొందిందని నేడు అభివృద్ధికి చిరునామాగా మార్చామని తెలిపారు. ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకున్న తర్వాత ఒక్కో రంగం అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నామన్నారు. క్రీడారంగంలోనూ జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు తమ ప్రయత్నాలు కొనసాగుతున్నా యన్నారు. ఎంవీఎస్ కళాశాలలో ఇవాళ మినీ ఇండోర్ స్టేడియం ప్రారంభించామని, స్టేడియం ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం పనులను త్వరలో పూర్తిచేసి అక్కడ జాతీయ స్థాయి క్రీడలను నిర్వహిస్తామన్నారు. యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటీ టవర్ కం ఎనర్జీ పార్క్ ఏర్పాటు చేశామన్నారు. అమర రాజు పరిశ్రమ ద్వారా 10,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఇప్పటికే ఐటి టవర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాలో 650 మందికి ఐటీ ఉద్యోగాలను అందించామని, వచ్చేనెల రెండవ తేదీన మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసి సుమారు పదివేల ఉద్యోగాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గ్రామోత్సవ్ కు హాజరైన రామ్ మిర్యాల, మంగ్లీ కార్యక్రమానికి తమ పాటల ద్వారా ఊపు తీసుకొచ్చారు. ఊరెళ్ళి పోతా మామ, ఊరు పల్లెటూరు పాటలతో సందడి చేశారు. అద్భుతమైన గాత్రంతో మైదానాన్ని హోరెత్తించారు. గతంలో అనేక మార్లు మహబూబ్ నగర్ వచ్చామన్నారు. అప్పుడు బోసిపోయినట్లు ఉన్న పట్టణం ఇప్పుడు కళకళలాడుతోందని రామ్ మిర్యాల, మంగ్లీ తెలిపారు.కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి రవి నాయక్, ఎస్పీ నరసింహ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, వైస్ చైర్మన్ గణేష్, డీవైఎస్ఓ శ్రీనివాస్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఈషా ఫౌండేషన్ ప్రతినిధులు శైలజ రాఘవ్ ప్రసాద్ గిరిజ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరామ్మ రాజ్యంలో పేదలందరికీ ఇండ్లు నిర్మిస్తాం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్‌రెడ్డి



మిడ్జిల్ : రాష్ట్రంలో మూడు నెలల తర్వాత రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని అర్హులైన పేదలందరికీ ఐదు లక్షల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తామని కర్ణాటక రాష్ట్రంలో తరహాలో మహిళ లందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ప్రజాహిత పాదయాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని రాణి పేట, మున్నానూర్, వాడియాల, వేముల, మసిగుండ్లపల్లి ,గ్రామాలలో పాదయాత్ర కొనసాగించారు.వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,టీఆర్ఎస్, బీఆర్ ఎస్ ప్రభుత్వం పేదల అసైన్ ల్యాండ్ భూములు గుంజుకుంటూ పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అబద్దాలతో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వానికి పరిపాలించే అధికారం కోల్పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు 500 రూపాయలకే సిలిండర్, రైతుబంధు సంవత్సరానికి 15 వేల కౌలుదారునికి కూడా 15వేల రూపాయలు అందిస్తామన్నారు. ఒకేదాప రెండు లక్షల రూపా యలు బ్యాంకు రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ మిత్తికే సరిపోతుందన్నారు. ఎన్నికల అప్పుడే ప్రభుత్వానికి ఉచిత హామీలు గుర్తుకొస్తాయని మూడు రోజులలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దరఖాస్తు ప్రజలు ఎలా చేసుకుంటారని వైన్స్ లకు ఏమో 20 రోజులు సమయం ఇస్తూ ప్రజాధనాన్ని వృధా చేస్తుందని తెలిపారు. మందు పై ఉన్న ప్రేమ పేదల ప్రజలపై ఈ ప్రభుత్వానికి ఏలాంటి ప్రేమ లేదన్నారు. అన్ని వర్గాలను విస్మరించిన ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని ప్రజలను కోరారు. ఏఒక్క గ్రామంలో కూడా పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని వాడియాల మసి గుండ్లపల్లి గ్రామాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నాణ్యత లేకుండా నిర్మాణం చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు. నాణ్యతలేను పనులు కొనసాగిస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. గత పది రోజుల క్రితం మోకాళ్ళకు గాయం కావడంతో డాక్టర్ల సూచన మేరకు పాదయాత్ర విరమించి శుక్రవారం నుండి పూజాహిత పాదయాత్ర ప్రారంభం చేశారు. గ్రామాల్లో పాదయాత్రకు మహిళలు యువకులు డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గౌస్ రబ్బాని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గౌస్, నరసింహ, సర్పంచులు మున్ననూర్ జంగయ్య, వేముల జంగయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ గడ్డల రాజేష్, మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, ఉమ్మడి మండల నాయకులు రమేష్ నాయక్, గోపి, అబ్దుల్ సమీ, ఆదాము, బిర్లా మల్లయ్య మంగలి రమేష్, ప్రశాంత్ రెడ్డి, బోర్ర రవి, బసవరాజు, బీరయ్య, కృష్ణయ్య, సత్యం గౌడ్, వెంకటయ్య పాల్గొన్నారు.

చదువుల తల్లి మల్లేశ్వరికి మెడిసిన్ లో సీటు



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అవకాశాలు ఉన్నా పెద్ద పెద్ద కార్పొరేట్ కాలేజీల్లో చదువుకొని సైతం నీట్ లో సీట్ రాని వాళ్ళు ఎందరో ఉన్నారని, అయితే ఒక ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివి, పేదరికం అను భవిస్తూ చాలీచాలని అవకాశాలతో ఎంతోమంది మహానుభావుల స్ఫూర్తిని తీసుకొని సంకల్పం ఉంటే సాధించలేనిది ఏమీ లేదని రుజువు చేసింది పాత్కుల మల్లేశ్వరి. పువ్వు పుట్టగానే పరమలిస్తుంది అనే సూక్తిని నాడు మదర్ తెరిసా రుజువు చేస్తే,నేడు పాత్కుల మల్లేశ్వరి సాధించి చూపింది. ఏదైనా సాధించాలన్న దృఢమైన సంకల్పం ఉంటే ఎంతటి లక్ష్యమైనా చేరుకోవచ్చు అని ఆమె రుజువు చేసింది. ఎంబీబీఎస్ లో సీటు సాధించి దాని రుజువు చేసింది నేడు పాత్కుల మల్లేశ్వరి.ఆమె ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందినది. నాగర్ కర్నూల్ జిల్లా,తెలకపల్లి మండలం, గౌరారం గ్రామానికి చెందిన ఒక సామాన్య రైతు కుటుం బానికి చెందిన పాత్కుల వెంకటేష్, పాత్కుల చెన్నమ్మ దంపతులకు ముగ్గురు సంతానం,మొదటి సంతానం మల్లేశ్వరి,రెండో సంతానం(బాబు)సాయి చరణ్,మూడో(బాబు) సంతానం,అభినవ్ మల్లేశ్వరి కి చిన్నతనం నుండి చదువు అంటే చాలా ఇష్టం,చదువులో చురుగ్గా ఉండి ప్రతి అంశం లో మంచి మార్కులు సాధించింది, తను ఎప్పటికప్పుడు తన తెలివితేటలు రుజువు చేసుకుంటూ ఉండేది.అది గమనించిన తన తండ్రి పాత్కుల వెంకటేష్,తల్లి పాత్కుల చెన్నమ్మ ఎలాగైనా సరే తమ కూతురిని డాక్టర్ను చేయాలని నిశ్చయించుకున్నారు.మేము ఎన్ని కష్టాలు పడ్డ కష్టాలు మా పిల్లలు పడరాదన్న ఉద్దేశంతో ఆమెను ఉన్నత చదువుల వైపు మళ్ళించారు. పదవ తరగతి వరకు తెలకపల్లి లో ఉన్న కేకే రెడ్డి పాఠశాలలో చదివింది. పదవ తరగతిలో 10/10 గ్రేడ్ సాధించింది తన సత్తా చాటింది.పై చదువులకు కార్పొరేట్ పాఠశాలల్లో చదివించడానికి తల్లిదండ్రుల కు స్తోమత లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గురుకులాలో హైదరాబాదులోని గౌడ్డొడ్డి గురుకుల పాఠశాల లో ఇంటర్మీడియట్ లో చేర్పించారు. . ఎక్కడ రాజీ పడకుండా చదువులో తన ప్రతిభను చాటుకుంటూ ముందు వరుసలో నిలిచింది.గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ లో 962 మార్కులు సాధించి క్యాంపస్ లోనే మొదటి వరసలో నిలిచింది. మల్లేశ్వరి,అక్కడ అధ్యాపకుల చేత ఎన్నో ప్రశంసలు పొందింది.గురువారం మల్లేశ్వరి స్వగ్రామం అయిన గౌరారంలో రేషన్ డీలర్స్ ఆధ్వర్యంలో మల్లేశ్వరి నీట్ లో సీటు సాధించినందుకు సన్మానం నిర్వహించారు.ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హాజరై అమ్మాయికి శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మల్లేశ్వరి నీకు గొప్ప భవిష్యత్తు ఉందని కచ్చితంగా నువ్వు పెద్ద డాక్టర్ అయ్యి తీరుతావు ఈ క్రమంలో ఏమైనా ఆర్థిక సహాయం కావాలంటే నేను అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చాడు.అనంతరం తెలకపల్లి మండల లోని పలువురు పాత్కుల మల్లేశ్వరి,వారి తల్లిదండ్రులను అభినందనలతో ముంచెత్తారు.

నవతెలంగాణ
వనపర్తి
2
శనివారం 12 ఆగస్టు 2023



నేడు ఎదుల రిజర్వాయర్ దగ్గర రైతుల సంబరం

వనపర్తి : మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లకు పర్యావరణ అనుమతులపై కేంద్రం వేసిన కేసులు క్లియర్ అయినందున ఏదుల రిజర్వాయర్ దగ్గర శనివారం పదివేల మంది రైతులతో సంబరం ఉంటుందని టిఆర్ఎస్ వనపర్తి పట్టణ అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ ఈ కార్యమానికి వనపర్తి పట్టణం నుండి 33 వార్డులల్లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, మున్సిపల్ కౌన్సిలర్లు కో ఆప్షన్, సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువత మహిళ కార్మిక రైతు అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు. పట్టణం బి, ఆర్ ఎస్, పార్టీ అధ్యక్షులు, కార్యవర్గం, రాష్ట్ర మార్క్ఫెట్యుడ్ డైరెక్టర్, గ్రంథాలయం సంస్థ, గొర్రెల కాపరుల సంఘము అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు, రైతు సమితి కార్యవర్గం, వక్ఫ్ బోర్డు కమిటి, మార్కెట్ కమిటి అధ్యక్షులు, కార్యవర్గం, అన్ని కార్మిక సంఘాల కార్యవర్గం,స్వంత కార్లు ఉన్నవారు కారుతో, బైక్ లు ఉన్నవారు బైక్ ర్యాలీతో రేపు ఉదయం 8 గంటలకు బి, ఆర్ ఎస్ పార్టీ పట్టణ కార్యాలయం మంత్రి ఇంటి దగ్గర నుండి టిఫిన్ చేసుకొని బయలు దేరాలని సూచించారు.

ఆర్‌బీఎస్ కే ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరం

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్టీ గురుకుల పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం (ఆర్.బి.ఎస్.కె)ఎం హెచ్ టి 4 వారి ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి ఉప కేంద్రం తూడుకుర్తి కూచకుల్ల రామచంద్ర రెడ్డి నేత్ర వైద్య కేంద్రం వారి సౌజన్యంతో శుక్రవారం మరికుంట లోని గురుకుల పాఠశాలలో ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరనికి ఆర్.బి.ఎస్.కె కోఆర్డినేటర్ బాలస్వామి,ప్రత్యేక కంటి వైద్య నిపుణులు డాక్టర్ దీపిక లతోపాటు వారి బృందాలు హాజరై పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 220 మంది పాఠశాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా అందులో 120 మంది విద్యార్థులకు వైరల్ కంటి సమస్య ఉన్నట్లు గుర్తించామని, 45మంది విద్యార్థులకుకంటి చూపుసమస్య ఉన్నట్లు గుర్తించి వారికి అద్దాలువాడాలని సూచించి, 154 మంది విద్యార్థులకు మందులు ఇచ్చారు. కార్యక్రమంలో ఎల్.వి.ప్రసాద్ కంటి ఆస్పత్రి సిబ్బంది దేవి చందర్ రావు, వెంకటయ్య కుమార్,విజన్ టెక్నీషియన్ లక్ష్మి ,ఆర్‌బిఎస్‌కె 4 మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ స్వప్న,డాక్టర్ రఘు,ఫార్మసిస్ట్ శ్రీవిద్య,ఏ ఎన్ ఎంలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పాలమూరు కష్టాలు తీరినట్లే

• రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి : పాలమూరు కష్టాలు తీరినట్లేనని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుమతుల నేపథ్యంలో మంత్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సుదీర్ఘ ప్రయత్నాలతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు లభించాయని మంత్రి చెప్పారు. ఈ పాటికి ప్రాజెక్టు పూర్తయి ప్రజలకు రెండేళ్ల క్రితమే ప్రాజెక్టు ఫలితాలు ప్రజలకు అందాల్సి ఉన్నదన్నారు. ఒక వైపు ఇంటి దొంగల కేసులు, పొరుగు రాష్ట్రం అభ్యంతరాలు, మరో వైపు కేంద్ర ప్రభుత్వం సహకరించని తీరుతో నిర్దిష్ట సమయంలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టుకు ఆటంకాలు ఏర్పడ్డాయని విమర్శించారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా ఇప్పటికే 85 శాతం పనులు పూర్తయి త్వరలో నీళ్లివ్వడానికి సిద్ధమయ్యామన్నారు. మిగిలిన



పనులను వీలయినంత తొందరగా పూర్తి చేస్తామని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా విడుదల చేస్తామన్నారు. కేసీఆర్ మాట ఇచ్చినట్లు పాలమూరు ప్రజల కాళ్లను పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా కృష్ణమ్మ నీళ్లతో తడుపుతానని, మడి, మడి తడుపుతానని శపథం చేశారు. ఆ కల త్వరలోనే నెరవేరబోతున్నదన్నారు. 55, 60 ఏళ్ల జిల్లా ప్రజల వెతలు సంపూర్ణంగా తీరే శుభసమయం ఆసన్నమవుతున్నదన్నారు. రైతులు, ప్రజలు వేయి కళ్లతో ఆ సమయం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఇప్పటికే నార్లాపూర్ , ఏదులలో పంపుల ఎరెక్షన్ పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన పనులు ఈ అనుమతుల కోసం ఆగాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సుదీర్ఘ వ్యూహానికి, ముందుచూపుకు ఇది ప్రతీక అని మంత్రి చెప్పారు. ఇన్ని ప్రతికూల పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టును తీసుకువెళ్లడం అనే అనితర సాధ్యమైన పని కేసీఆర్కే సాధ్యమయిందన్నారు. మరెవరివల్లా ఇది సాధ్యం అయ్యేది కాదన్నారు.

చెత్త సేకరణ చేసి వీధులన్నీ శుభ్రం చేయాలి

• అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు



నవతెలంగాణ- వనపర్తి రూరల్

గ్రామ పంచాయతీలో ప్రతి రోజూ ఇంటింటి నుండి చెత్త సేకరణ చేసి వీధులన్నీ పరిశుభ్రంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ యస్ తిరుపతి రావు సూచించారు. జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధికరించడం లో భాగంగా శుక్రవారం పెద్ద మందడి మండలంలోని బలిజపల్లి, ఉండాయి తాండా, చిన్న మందడి, వీరాయిపల్లి, బగ్గపల్లి గ్రామాలను సందర్శించి పంచాయతీ సెక్రటరీల పని తీరును పరిశీలించారు. గ్రామ పంచాయతీ టాక్స్ వసూలు, జనన మరణాలు రికార్డులు, గ్రీన్ బడ్జెట్, హరిత హారం, పారిశుధ్యం పనులను పరిశీలించారు. అదేవిధంగా వైకుంఠ ధామంలో కల్పించిన ఏర్పాట్లు, నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్ లను తనిఖీ చేశారు. బుగ్గపల్లి లో మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంటును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వెంట డిపిఓ సురేష్ కుమార్ సర్పంచ్లు ఎంపీడీవోలు ఎంపీలు తదితరులు పాల్గొన్నారు

పదివేల మంది రైతులతో ఎదుల రిజర్వాయర్ దగ్గర సంబరాలు

నవ తెలంగాణ-వనపర్తి రూరల్

పదివేల మంది రైతులతో ఏదుల రిజర్వాయర్ దగ్గర శనివారం సంబరాలు ఉంటాయని, ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరవుతారని జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దశాబ్దాలుగా వివక్షకు గురైనటువంటి ఉమ్మడి పాలమూరు జిల్లా పాలమూరు ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మ నిటిని మళ్లించి బీటలు వారిన మన పంట పొలాలు సస్యశ్యామలం గా మారతా యన్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లా పై ముఖ్యమంత్రికి ప్రత్యేకమైన ప్రేమాభిమానాలు ఉన్నాయన్నారు. పర్యావరణ అనుమతుల కోసం తెలంగాణ ప్రభుత్వం పట్టుదలతో కృషి చేసిందని ఇప్పటికే జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు

నిర్మాణ పనుల పరిశీలన



నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని కతేపల్లి గ్రామంలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ కార్యక్రమంలో భాగంగా కతే పల్లి గ్రామంలో వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు,పనులను,రోడ్లు, ఇంకుడు గుంతలు, నిర్మాణ పనులను కమిటీ పరిశీలించారు.కార్యక్రమంలో మౌనిక, విష్ణువర్ధన్ రెడ్డి సర్పంచ్, వెంకటేశ్వర్లు ఎంపీడీవో, అంగన్వాడీ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు మున్సిపాలిటీ మండల పరిధిలోని గోపన్ పేట, కరివేన బొసింగ్ తండా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొం టున్నట్లు ఆ పార్టీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు మున్సి పాలిటీలు ఎస్టిఎఫ్ నిధులు కోటి రూపా యలతో అన్ని వార్డులలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ, ఎస్సీ కాలనీలలో మన ఊరు మనబడి పథకం ద్వారా 40 లక్షల రూపాయలతో పాఠశాలలో భూమి పూజ, తండాలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణాలకు పూజ, చిల్డ్రన్ పార్కు ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

మదనాపురం : మదనాపురం మండలంలోని గోపన్ పేట గ్రామానికి నేడు మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వస్తున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు తెలిపారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో పల్లెదవాఖాన తో పాటు ఆరు లక్షలతో అండర్ డ్రైన్ పనులకు శంకుస్థాపనలు చేసి, సీసీ రోడ్లను ప్రారంభిస్తారని వెల్లడించారు.మదనాపురం, ఆత్మకూర్ మండలంలోని నాయకులు అదిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

20న ముస్లిం సంకల్ప సభ.

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ఆగస్టు 20న ముస్లిం సంకల్ప సభ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు మహమ్మద్ గైసుద్దిన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇట్టి సభ పట్టణంలోని ఎంజి గార్డెన్ నందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జస్టిస్ చంద్రకుమార్, రిటైర్డ్ హైకోర్టు జడ్జ్, కవి, రచయిత షేక్ యూసుఫ్, ప్రొఫెసర్ అన్వర్, తదితరులు హాజరైతునట్లు తెలిపారు.

మృతుని కుటుంబానికి తూడి మేఘారెడ్డి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి పట్టణంలోని ఎనిమిదో వార్డు శ్రీనివాసపురంకు చెందిన నాగేంద్రం ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి , నియోజకవర్గ నాయకులు తూడి మేఘారెడ్డి తక్షణ సహాయంగా భార్య బాలమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కిచ్చారెడ్డి, మేఘారెడ్డి లకు మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ టియంఆర్ గ్రూపు సభ్యులు, నాయకులు ఉమ్మల రాములు, పోలికల బాలస్వామి, ఉమ్మల్లశాంతన్న, శంకర్ నాయక్, గుజ్జుల నరసింహ, సాయినాయక్ పాల్గొన్నారు.



ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలుండాలి

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి : స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాటు పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అగుచున్న సందర్భంలో వచ్చిన ఈ వేడుకలను ఆగస్టు 15 నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో ఎలాంటి అవాంతరాలు కలుగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను సూచించారు. ప్రభుత్వ పథకాల పై అవగాహన కలిగించే విధంగా స్టాల్స్ లో ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. స్టాల్స్ పర్యవేక్షణ బాధ్యతలు వనపర్తి ఆర్డీఓకు అప్పగించారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ, ఈ డిస్ట్రిక్ మేనేజర్ లను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యత జిల్లా విద్యాధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఒక కమిటీగా వ్యవహరించి పర్యవేక్షించాలని కళాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని బాధ్యతలు అప్పగించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులను, విద్యార్థులను ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజానీకానికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ఎస్. తిరుపతిరావు, ఆర్డిఓ పద్మావతి, డిఎస్పి ఆనంద్ రెడ్డి తోపాటు డిఆర్డిఓ, డిపిఓ, వ్యవసాయ శాఖ, ఫైర్ స్టేషన్, సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా వైద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంల మానవహారం, నిరసన

వనపర్తి : రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రం అంబేద్కర్ గురించి రాజీవ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారం నిర్మించి నిరసన తెలిపారు. సీపీఐ అనుబంధ భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు కేతేపల్లి మాజీ సర్పంచ్ పి. కళావతమ్మ పాల్గొని వారి పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి మోష, ఏఎన్ఎంల నాయకురాళ్ళు కృష్ణవేణి, లక్ష్మమ్మ ,సుమిత్ర మాట్లాడుతూ.. 2008నుంచి సుమారు పదహారేళ్లుగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను



రెగ్యులర్ చేయకుండా, జులై 26న మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్(ఏఎన్ఎం) భర్తీకి కొత్తగా 1530 మంది భర్తీకి ప్రభుత్వ నోటిఫికేషన్ ఇచ్చిందని వెంటనే నోటిఫికేషన్ రద్దు చేయాలన్నారు. కరోనా కష్టకాలంలోనూ ప్రాణాలకు తెగించి సేవలు అందించిన రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఏఎన్ఎం లకు నెలకు రూ.లు 80 వేలకు పైగా వేతనం ఇస్తున్నారని, అంతే పని చేస్తున్న రెండవ ఏఎన్ఎం లకు మాత్రం రూ.లు 25 వేలు మాత్రమే ఇస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం కుటుంబ ఆరోగ్య శాఖ కమిషనర్ కు ఆగస్టు 2వ తేదీన 15 రోజుల సమ్మె నోటీసు ఇచ్చామని, పరిష్కరించకుంటే ఆగస్టు 16 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామన్నారు. ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ ఏఎన్ఎం సంఘం నాయకులు లలిత, లావణ్య, లక్ష్మి ,శారద ,శ్రీదేవి ,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం పోలీసులకు ఇచ్చినటువంటి వాహనాల పనితీరును వాటి నిర్వహణను జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పరిశీలించారు ఈ వాహనాలకు సంబంధించిన రిపోర్టులను ఎంపీ ఓ శ్రీనివాసులు జిల్లా ఎస్పీకి నివేదిక అందజేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 15 పోలీస్ స్టేషన్ల పరిధిలో గల పోలీసు వాహనాలు ఒక దేశం రెండు మినీ బస్సులు నిరంతరంగా వివిధ ప్రజా సేవలకు వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన వాహనాలను సమకూర్చరన్నారు. ఇంతవరకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రజాసేవలు కొనసాగిస్తున్నాయని ఆమె తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ



క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారికి తెలిపారు. డ్రైవర్ లు వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వాహనాలను కండిషన్లను ఉంచుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఎస్ఐ శీనివాస్ ,అప్పలనాయుడు ఆర్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

అజ్జకోలు భవనాలకు అందం కరువాయే

• పట్టించుకోని అధికారులు...

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామంలో ఉన్న పలు ప్రభుత్వ భవనాలు రూపు రేఖలు కోల్పోయినట్లు దర్శనమిస్తున్నాయి. సంబంధిత ప్రభుత్వ అధికారులు గ్రామానికి వచ్చి పోతుంటారు. కానీ వాటిని పట్టించుకునే దాఖాలే కరువయ్యాయని కొందరు విమర్శలు గుప్పిస్తున్నారు.లక్షలు వెచ్చించి కడతారు కానీ ఏనాడూ వాటిని వినియోగించుకోలేదంటు అసహనం వ్యక్తపరుస్తున్నారు. మహిళా సమాఖ్య భవనానికి తలుపులు విరగొట్టినా,అందులోని గోనె సంచులను కూడా పట్టించుకోకుండా ఉంటున్నారని తెలిపారు. వినియోగంలో లేని భవనాలను ఏదో ఒక మంచి పనికి వాడితే బాగుంటుందని అభిప్రాయ పడుతున్నారు. ఉన్నత ప్రజాప్రతినిధులతో పాటు మంచి రాజకీయ అనుభవం కలిగిన నాయకులున్న అజ్జకొలులో రోడ్డు పక్కలే ఉన్న ఈ భవనాలు ఎందుకు కనబడటం లేదోనని విరుచుకుపడుతున్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శ



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో 21 వ వార్డు నందిమల్ల గడ్డకు చెందిన నందిమల్ల లక్ష్మీదేవి అమ్మ మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి లక్ష్మి దేవమ్మ కుటుంబానికి దహన సంస్కారాలకు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఆమె పార్థీ దేవానికి పూల మాల వెసి నివాళులర్పించారు. అనంతరం గోపాల్పేట మండలం చెన్నారం గ్రామానికి చెందిన ఉప్పర ఈశ్వరమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆయన వెంట గోపాల్పేట బ్లాక్ అధ్యక్షుడు పర్వతాలు యాదవ్, వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ ,పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, గంధం చిట్టమ్మ తదితరులు ఉన్నారు.

21 లోగా ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల ఫీజులు చెల్లించండి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 10వ తరగతి, ఇంటర్‌కు సంబంధించిన పరీక్షలు అక్టోబర్ 2023కు గాను ప్రభుత్వం పరీక్షలకు సంబంధించిన ఫీజును ఈనెల 21 లోగా ఆన్‌లైన్ ల్లో మీసేవ కేంద్రాలలో చెల్లించాలన్నారు. 21 లోగా అపరాధ రుసుము లేకుండా ఉంటు ందన్నారు. ఈనెల 31 వరకు1 పేపర్ కు 25 రూపాయల అపరాధ రుసుముతో చెల్లించవలసి ఉంటుందన్నారు. 1/9/2023 నుండి5/9/2023 వరకు పేపర్ కు 50 రూపాయల అపరాధ రుసుముతో చెల్లించవలసి ఉంటుందని మధుకర్ తెలిపారు.

ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎస్సై జాబ్ సాధించా

నవతెలంగాణ - ఊరుకొండ

కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊరకోండ మండలం ఇప్పపడ్ గ్రామానికి చెందిన బి మధుసూధన్ రెడ్డి ఆదివారం వెలువడిన ఎస్సై ఫలితాల్లో ఎస్సై జాబ్ సాధించినట్లు తెలిపారు. తాను పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎస్సై జాబ్ సాధించినట్లు తెలిపారు. మధుసూధన్ రెడ్డి ఎడూ సంవత్సరాల వయస్సు లో ఉన్నపుడే తండ్రిని కోల్పోయారని పేర్కొన్నారు. తల్లి ఇందిరమ్మ,మేన మామ శేఖర్ రెడ్డి ప్రోత్సాహం కృషి తో కల్వకుర్తి లో ప్రియమిరి చదువులు చదివి ఉన్నత విద్య అభ్యసం హై దారబాదు లో కొనసాగిందన్నారు. బిటెక్ కోర్సులు పూర్తి చేసి సాఫ్ట్వేర్ జాబ్ చేసినప్పటికీ నా వంతుగా సమాజ సేవ చెయ్యాలని అలాంటి ఉద్యోగం పోలీసు శాఖ ద్వారా చెయ్యవచ్చు. అనే సివిల్స్ ప్రిపేర్ అవుతు.. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్న 2018 లో ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు ఫ్రెరీఫేర్ కాగా కొద్ది మార్కుల తేడాతో ఎస్సై జాబ్ దక్కలేదు అన్నారు. చివరకు చిన్న కానిస్టేబుల్ ఉద్యోగం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జీవితం కొనసాగిందన్నారు. నాకు సహకరించిన మా మేనమామ శేఖర్ రెడ్డి కి విశ్వాస పాత్రునగా ఉంటా అని పేద ప్రజలకు,పేద విద్యార్థులకు నా వంతు సహకారం అందిస్తానని ఎస్సై ఉద్యోగం సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందని మధుసూదన్ రెడ్డి చెప్పారు.

తడి ,పొడి చెత్తలను వేరు చేయాలి

• జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ కుమార్

నవతెలంగాణ - తిమ్మాజిపేట

తడి పొడి చెత్త లను వేరు చేయడం తప్పనిసరి అని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ కుమార్ గ్రామాలలో వాహనాలలో తరలిస్తున్న తడి పొడి చెత్తను ముందుగానే వేరు చేయడం తప్పనిసరి అని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ కుమార్ సూచించారు. మండలంలోని వెంకాయపల్లి గ్రామాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ దీపక్ కుమార్ గ్రామపంచాయతీలో రికార్డులను పల్లె పకృతి వనాని నర్సరీలను స్మశాన వాటిక డంపింగ్ సంపద వనాలను పరిశీలించారు. అలాగే తడి పొడి చెత్తలను వేరుచేసి తయారుచేస్తున్న వర్మీ కంపోస్ట్ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు. తడి పొడి చెత్తను ముందుగానే వేరు చేయడం ద్వారా ఇబ్బందులు ఉండవన్నారు గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో కరుణశ్రీ, ఎంపీ ఓ బ్రహ్మచారి పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు, పుస్తకాలు పంపిణీ



నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ నోట్ బుక్స్‌ను జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, సర్పంచ్ గాదం రాణి పరమేష్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, టీచర్లు, మండల నాయకులు గాడీల ప్రశాంత్,ఎల్ఐసి కృష్ణగౌడ్ ,విష్ణువర్ధన్‌రెడ్డి, దూతమన్నెంకొండ,వార్డు మెంబర్లుబాబు ,పరశురాములు, కొండన్న నాయకులు కృష్ణ కుమార్ అడ్వకేట్, గడువుల బాలరాజు, సీఎం మన్నెంకొండ, మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, డైమండ్ వెంకటేష్, చింటూ, దోలు కురుమన్న, పీజే పల్లి వేపాల్ రెడ్డి, రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

17 18 తేదీలలో రాష్ట్రస్థాయి హాకీ అకాడమీకి సెలక్షన్స్

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలో హాకీ అకాడమీలో ఖాళీగా ఉన్న 13 స్థానాలకు రాష్ట్రస్థాయిలో అభ్యర్థులను ఎంపిక చేయడానికి ఈనెల 17 18 తేదీలలో డాక్టర్ బాలకృష్ణయ్య మినీ స్టేడియం వనపర్తి నందు ఎంపికలు నిర్వహించనున్నట్టు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి టి సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు. సెలక్షన్ కు వచ్చేటటువంటి వారు 10 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు. పాఠశాల నుండి పొందినటువంటి జనన ధ్రువీకరణ పత్రం ఎమ్మార్వో చేత జారీ చేయబడినటువంటి జనన ధ్రువీకరణ పత్రము ఆధార్ కార్డు కమ్యూనిటీ సర్టిఫికెట్ హాకీలో ఏమైనా పోటీల్లో పాల్గొని ఉంటే వాటి యొక్క సర్టిఫికెట్లు తీసుకొని రావాలన్నారు. ఈ సెలక్షన్ పాల్గొనే వారు 31/8/23 నాటికి 16 సంవత్సరముల లోపు బాలురు మాత్రమే అర్హులన్నారు. 17వ తేదీ ఉదయం 8 గంటల లోపు సంబంధిత ధ్రువపత్రములను డాక్టర్ బాలకిష్టయ్య మినీ స్టేడియం గ్రౌండ్స్ వనపర్తి నందు రిపోర్టు చేయవలసి ఉంటుందన్నారు. ఏ ఒక్కటి లేకున్నా సెలక్షన్ కు అనుమతించబడదని ఆయన తెలిపారు.

బహుజన సమాజ్ వాదీ పార్టీ ని బలోపేతం చేస్తాం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దమందడి మండలంలో శుక్రవారం నాడు బహుజన సమాజ్ పార్టీ బూత్ కమిటీలను మండల కమిటీ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో వేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి నాగనమోని చెన్నా రాములు అసెంబ్లీ అధ్యక్షులు గట్టు మన్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా చెన్న రాములు మాట్లాడుతూ పెద్దమందడి మండలంలో బీఎస్పీ పార్టీని బూత్ కమిటీ స్థాయిలో బలపేతం చేసి రాబోయే శాసనసభ ఎన్నికలలో అత్యధిక మెజారిటీని సాధించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గట్టు మన్యం మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ యువకులు ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి రావాలని బహుజనులకు సుపరిపాలన అందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కమిటీ నాయకులు విష్ణు వసంత్ నరసింహ నాగయ్య తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవ తెలంగాణ -ఆత్మకూరు

అమరచింత పట్టణంలో పాత బస్టాండ్ నందు శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ, ఆర్టీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కేసీఆర్, చెట్టెం రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో కలపడం సంతోషాదాయక మని ఆర్టీసీ ఉద్యోగులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్. ఏ .రాజు,ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకులో పని చేస్తూ డబ్బులతో పరార్

• యాజమాన్యాన్ని బురిడి కొట్టిన శివకాంత్

నవతెలంగాణ-మదనాపురం



మదనాపురం మండల కేంద్రంలోని లక్ష్మి నరసంహ ఫిల్లింగ్ స్టేషన్ లో పని చేసే యువకుడు శివకాంత్ గౌడ్ యాజమానికి బురిడి కొట్టించి డబ్బులతో పరారైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.కొత్తకోటకు చెందిన శివకాంత్ గౌడ్ గత కొన్ని సంవత్సరాలుగా పెట్రోల్ బంకుల్లో పనిచేసే వాడని అక్కడి సిబ్బంది తెలియజేశారు. సోమవారం డీజిల్ సెక్షన్ లో పనిచేస్తూ వచ్చిన 1,53,160 రూపాయలను అక్కడి సిబ్బందికి అప్పజెప్పకుండా పరారైనట్లు వెల్లడించారు.ఈ విషయాన్ని పెట్రోల్ బంకు యాజమాన్యం కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకెళ్లగా వారు పూటకో మాటను వివరిస్తున్నారంటున్నారు.

నవతెలంగాణ

నాగర్‌కర్నూల్
3
శనివారం 12 ఆగస్టు 2023

సూచిక బోర్డులు ఏర్పాటు

నవతెలంగాణ స్పందన



ఉప్పునుంతల : అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం పరిధిలో బీటీ రోడ్డుపై కల్వర్టు నిర్మాణం దగ్గర సూచిక బోర్డులు లేకపోవడంతో నిత్యం రాత్రి వేళలో వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. ఈ విషయంపై సోమవారం'నవతెలంగాణ' జిల్లా ఎడిషన్లో సూచిక బోర్డులు లేమి అనే శీర్షికపై ప్రచురితమైంది. దీనికి స్పందించిన పంచాయితీ రాజు ఏఇ సందీప్ రెడ్డి గురువారం కల్వర్టు నిర్మాణ ప్రాంతంలో కల్వర్టుకు ఇరువైపులా సూచిక బోర్డులో ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. పనులు కొనసాగుతున్నప్పుడు ప్రమాదాలు జరగకుండా చూసుకుంటామన్నారు.

దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

తెలకపల్లి : మండల పరిధిలో ని గౌరారం గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి రూ. 4లక్షల నిధుల నుంచి శుక్రవారం భూమి పూజ చేసినట్లు సర్పంచ్ చిన్న జమ్ములు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామ్‌రెడ్డి, రాజేందర్ గౌడ్, నాయకులు లక్ష్మయ్య, మహమూడ ద్, ఆంజనేయులు, వెంకటయ్య, జంగయ్య, శాంతయ్య శివ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో యువకులు చేరిక..



పదర : మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి స్వామి నాయక్ ఆ పార్టీకి రాజీనామా చేసి శుక్రవా రం కాంగ్రెస్‌లో చేరారు. మండల పరిధిలోని చిట్లంకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువకులు 30 మందికి మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డా.వంశీకృష్ణ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన యువకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అచ్చంపేట నియోజకవర్గంలో డా.వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. 2018 ఎన్నికల ముందు బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి, 9ఏళ్ల నుంచి నిరుద్యోగ యువకులను మోసం చేసిన బీఆర్ఎస్‌ను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కోరారు. కార్యక్రమంలో రసనురి మహేష్,అజ్జు , వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

ఉప్పునుంతల : మండల పరి ధిలోని తిరుమలపూర్ గ్రామంలో డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచన మేరకు శుక్రవారం నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీ, ఎస్సీసెల్, బీసీసెల్ కమిటీల ను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు పెరుమల శ్రీను, ఉపాధ్యక్షుడు గుడి సత్యయ్య, కార్యదర్శి ఆరెకంటి బంగారి, ప్రధాన కార్యదర్శి రసమల రేణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రన్‌సింగ్, సహాయ కార్యదర్శి ధూడ్డ నరేష్, కోశాధికారి రసమల పర్వతాలు, సలహాదారులు తిపర్తి బల్‌రెడ్డి, సీతారాల వంకటయ్య గౌడ్, కేతపల్లి లక్ష్మయ్యను ఎన్నుకున్నారు. బీసీసెల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాసమల్ల సందీప్ యాదవ్, ఉపాధ్యక్షుడు మల్లెకాడి ధర్మాజీ, ప్రధాన కార్యదర్శి కడరి శ్రీను, కార్యదర్శి ఫుల్‌సింగ్, కోశాధికారి జబ్బు పరమేష్, సహాయ కార్యదర్శి కేతపల్లి తిరుపతయ్య ఎన్నికయ్యారు. ఎస్సీసెల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వంగూరు శేఖర్, ఉపాధ్యక్షుడు కనికా సహదేవ్, ప్రధానకార్యదర్శి కనికా బాలక్రిష్ణ, కార్యదర్శి వంగూరు చెన్నయ్య, కోశాధికారి పరిగాల ఆంజనేయులు, సహాయ కార్యదర్శి కరేకంటి వెంకయ్యని నియమించి వారికి నియమావళి పత్రాన్ని అందించానట్లు మండల ప్రెసిడెంట్ కట్టా అనంతరెడ్డి అన్నారు. కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

డీలర్ కుమార్తెకు ఎంబీబీఎస్ సీటు



తెలకపల్లి : మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ వెంకటయ్య కుమార్తె మల్లీశ్వరికి ఎంబీబీఎస్ మెడికల్ సీటు సాధించడంతో శుక్రవారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మల్లేశ్వరిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగా చదివి వైద్య విద్యలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు మొహమ్మద్ సాదిక్ పాష, రేషన్ డీలర్ల జిల్లా ప్రతినిధులు, జిల్లా కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

బీహెచ్‌పీఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలో శుక్రవారం వికలాంగుల పోరాట సమితి సమావేశాన్ని లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వ హించారు. కార్యక్రమానికి బీహెచ్‌పీ ఎస్ జిల్లా వర్కింగ్ అధ్యక్షులు ఆకా రం నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఆయన సమ క్షంలో గ్రామ వికలాంగుల ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షులుగా రమేష్, ప్రధాన కార్య దర్శిగా బండారు చంద్రశేఖర్, కార్యదర్శిగా గడ్డికోపుల రాముడు, కార్యనిర్వాహక అధ్యక్షునిగా లక్ష్మన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న ఎంపీపీ




పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని సాతాపూర్ గ్రామ సర్పంచ్ కుందేల పద్మమ్మ భర్త పరశురాం ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీటీసీ వెంకటయ్య, దేవుని తిరుమ లాపూర్ సర్పంచ్ సత్యం, గన్నోజుల శ్రీకృష్ణమాచారి, గోపాల్‌రావు, శివరావు, గోపాల్‌నాయక్ ఉన్నారు.

ప్రయోజకులుగా మార్చేందుకు కృషి



కందనూలు : ఐటీ విభాగంలో ప్రయోజకులుగా మార్చేందుకు నాగర్‌కర్నూల్ జిల్లా, మండల పరిధిలోని వందలపల్లి గ్రామానికి చెందిన ఆనపాటి రమేష్ సాఫ్ట్ నిరంతరం కృషి చేస్తుందని రమేష్ తెలిపారు. ఇటీవల సింగపూర్‌లో నిర్వహించిన ప్రపంచ ఐటీ మహాసభ లలో బెస్ట్‌టెక్ ఇనిస్ట్యూట్ ఎక్సలెన్సీ అవార్డును అందుకున్న ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో గత 7ఏళ్లుగా ఐటీ విభాగంలో శిక్షణ ఇవ్వడంతో పాటు సుమారు 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలలో 40దేశాల ఐటీ ప్రతినిధులు పాల్గొన్నారని వివరించారు. అవార్డు అందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఉత్తమ ప్రయోజనాలు పొందేందుకు శిక్షణలు పనిచేస్తాయన్నారు. తమ సంస్థ ఉద్యోగ అవకాశాల కల్పనకు నిరంతరం పనిచేస్తుందన్నారు.

విద్యార్థులు కీడల్లో రాణించాలి



పెంట్లవెల్లి : మండల కేంద్రంలో మండలస్థాయి క్రీడాల నిర్వహణకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పధానోపాధ్యాయులు బలరామకృష్ణరావు అధ్యక్షతన వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న మండలస్థాయి క్రీడలు నిర్వహింస్తామన్నారు. ఈ క్రీడల్లో బాల, బాలికలు అండర్-14 అండర్-16 అన్ని పాఠశాలల బాల, బాలికలు పాల్గొనేలా చూడా లని ఉపాధ్యాయులను ఆయన కోరారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యా యులు రంగినేని శ్రీధర్, రేవతి, ప్రతాప్ సింగ్, క్రాంతి పాల్గొన్నారు.

రేషన్ కార్డులను విడుదల చేయాలి : కేవీపీఎస్



కొల్లాపూర్ : రేషన్‌కార్డులను వెంటనే విడుదల చేయాలని కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు డిమాండ్ చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో, గ్రామాలలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే చేస్తూ ఇప్పటివరకు ప్రజలకు రేషన్ కార్డులు లేని పరిస్థితి ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి అలాంటప్పుడు గ్రామాలలో ఏ ఒక్కరికి కూడా రేషన్‌కార్డు లేని పరిస్థితి ఉందన్నారు. అందుకే తక్షణమే ముఖ్యమంత్రి ప్రజలకు మొట్టమొదటగా రేషన్ కార్డులను విడుదల చేయాలన్నారు. గృహలక్ష్మి పథకం మాత్రమే కాదు వివిధ రకాలైన సంక్షేమ పథకాలకు కావాల్సింది రేషన్‌కార్డు మాత్రమే అని, దానిని ఇప్పటివరకు కూడా అమలు చేయని పరిస్థితి ఉందని ఆయన ఖండించారు. సమాజంలో జనాభా పెరుగుతుంది. కానీ తగ్గబోదని పెరుగుతున్న జనాభాను గుర్తించి తక్షణమే రేషన్ కార్డులను విడుదల చేయాలన్నారు. గతంలో రేపు, ఎల్లుండి అన్నట్లుగా ప్రజలను మోసం చేశారన్నారు. పెరుగుతున్న జనాభాని ఉద్దేశించి తక్షణమే రేషన్‌కార్డులను విడుదల చేయాలని వారికి రేషన్ కార్డు అన్ని రకాల సదుపాయాలకు అర్హులయ్యే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్యక్రమంలో సంజు, సత్యనారాయణ, గోవర్ధన్, శ్రీకాంత్, నాగేష్ పాల్గొన్నారు

జోతిరావుపూలే జీవితం ఆదర్శనీయం : ఎమ్మెల్యే



కందనూలు : మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమని నాగర్‌కర్నూల్ శాసనసభ్యుడు మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్త వద్ద చేతివృత్తులు, శ్రమజీవులు గాజుల వెంకట్‌స్వామి, టైలర్ మోహన్, మహిళలతో కలిసి ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య రచించిన బహుజన బావుటా దీర్ఘకావ్యం పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకు ప్రజల సాహిత్యము చేరాలనే ఉద్దేశంతో బడుగుల విద్యకై సామాజిక దురాచారాలు, కులనిర్మూలనకై జీవితాంతం పోరాడిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావుపూలే అన్నారు. అయన జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంటరానితనం కులనిర్మూలనతో పాటు మహిళా వికాసానికి అవిశ్రాంతం పోరాటం చేసిన మన మార్గదర్శి అని తెలిపారు. అణగారిన వర్గాల అభివృద్ధికి విద్యనే మూలమని మహిళా విద్యకు బడుగుల విద్యకై తొలి చదువుల జోతిని వెలిగించిన మహత్మా జోతిరావు పూలే, సావిత్రి బాయిపూలేలు మనకు ఆరాధ్యనీయులన్నారు. బహుజన తాత్వికుడు సత్యశోధకుడు మహత్మా జోతిభాపూలే జీవితం పోరాటాలపై వచ్చిన దీర్ఘ కావ్యాన్ని రచించిన కవి వనపట్ల సుబ్బయ్యను అభినందించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాబురావు, బీఆర్ఎస్ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, మన్నెపురెడ్డి, భాస్కర్‌గౌడ్, సుబ్బారెడ్డి, కవులు డి.రాములు, వహీద్ ఖాన్, మహమ్మద్ ఖాజ, సీనియర్ జర్నలిస్టు కందికొండ మోహన్, మురళీధర్ రావు పాల్గొన్నారు.

అభ్యర్థులు ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలి : డీఈఓ



కందనూలు : కేజీబీవీల్లో టీచింగ్ ఉద్యోగాల ఫలితాల ఆధారంగా శుక్రవారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరైన అభ్యర్థులు తమకు ఏదైనా అభ్యంతరాలు ఉంటే శనివారం మధ్యాహ్నం 1గంట లోపు డీఈఓ కార్యాలయంలో తెలపాలని డిఈఓ గోవింద రాజులు శుక్రవారం తెలిపారు. కేజీబీవీల్లో ఉద్యోగాల రాత పరీక్షల ఫలితాలను గురువారం రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారులు విడుదల చేశారన్నారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లలో పొందుపరిచారన్నారు. డీఈవో కార్యలయంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని వివిధ కేజీబీవీలో ఖాళీగా ఉన్న 44టీచింగ్ పోస్టులకు గాను మెరిట్ జాబితా నుంచి ఖాళీలకు అనుగుణంగా 1: 3నిష్పత్తిలో 132మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేశారన్నారు. మెరిట్ జాబితాను శనివారం విడుదల చేస్తామని, మధ్యాహ్నం 1గంట లోపు మాత్రమే అభ్యర్థులు తమ అభ్యంతరాలను తెలపాలన్నారు.ఆన్‌లైన్ దరఖాస్తు సమయంలో ఇచ్చిన మొబైల్ నంబర్‌కు ఫోన్ చేసి, ఎంపికైన విషయం అభ్యర్థులకు తెలియజేస్తామన్నారు. సర్టిఫికెట్ల వెరి ఫికేషన్ ప్రక్రియలో జీసీడీఓ సూర్యచైతన్య, నోడల్ అధికారి కురుమయ్య, ఏసీ రాజశేఖర్‌రావు, కో-ఆర్డినేటర్లు నూరుద్దీన్, మురళీధర్‌రెడ్డి, బరపటి వెంకటయ్య, షర్ఫుద్దీన్, డీఎస్ఓ కృష్ణారెడ్డి, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజ్, పర్యవేక్షకులు సుజాత, రవి యాదవ్, శైలజ, ఎస్‌పీసీ ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్ల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి : సీఐటీయూ



కందనూలు : తె స్కూల్ స్వీపర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూళ్లలో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచాలని తెలంగాణ స్కూల్ స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 160మంది స్కూల్ స్వీపర్లు 48 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోక బ్రతుకు భారంగా మారిందని, దీని మూలంగా ఆర్థికంగా చితికిపోయి స్కూల్ స్వీపర్లు తీవ్రంగా నష్టపోయారన్నారు. జీవితాంతం విధులు నిర్వహిస్తూ మరణించిన స్వీపర్ల కుటుంబాలకు కనీసం పెన్షన్ సౌకర్యం కూడా లేదన్నారు. తెలంగాణ వస్తే మా ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని ఆశపడ్డ స్కూల్ స్వీపర్లకు నిరాశ మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరిగౌడ్, వెంకటయ్యగౌడ్, అర్జున్, మామదల్లి రామస్వామి, నారాయణగౌడ్, నారాయణ, నిరంజన్, పుల్లయ్య, జయమ్మ, అలివేలమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి



కందనూలు : నోటిఫికేషన్ రద్దు చేసి కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఫస్యుద్దీన్ అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16 సంవత్స రాల నుండి సెకండ్ ఏఎన్ఎంలు గ్రామాల్లో పనిచేస్తున్న నేటికీ పర్మినెంట్ చేయకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ కిట్టు, ఆన్‌లైన్‌లో ఐహెచ్ఐపీ, డబ్ల్యూహెచ్‌సీ, అబాకర్స్, 32 రికార్డులను ఆన్‌లైన్ చేస్తూ 24గంటల పని చేస్తూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని ఇబ్బందులను ఎదుర్కొని పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. తక్షణమే సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పండగ వారంతా సెలవులు ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు సుగుణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హైమావతి, కృష్ణవేణి, లక్ష్మీనరసమ్మ, కళావతి, మీనకుమారి, శ్వేత, వనజ, సీఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్ పాల్గొన్నారు.



కొల్లాపూర్ : రెండవ ఏఎన్ఎంలు తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేయాలని శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేశారు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.కిరణ్‌కుమార్ జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు ఆర్.ఇందిర, మండల కార్యదర్శి తుమ్మల శివుడు, కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎండి.యూసుఫ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో రెండో ఏఎన్ఎంలు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. కాబట్టి నోటిఫికేషన్ రద్దుచేసి రెండో ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. కార్యక్రమంలో మంజుల, సరళ, పుష్ప, రాజేశ్వరి, వెంకటలక్ష్మి, చంద్రకళ, సుమతి, రెండో ఏఎన్ఎంలు పాల్గొన్నారు

బాలికల వేధింపులపై సైబర్ నేరాలపై షీ టీమ్ అవగాహన సదస్సు



నవతెలంగాణ-కందనూలు

షీ టీమ్ ఇంఛార్జీ విజయలక్ష్మి శుక్రవారం షెడ్యూలు కులాల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల, హైస్కూల్ కొల్లాపూర్‌లో షీ టీమ్ అవగాహన సదస్సులో టీమ్ ఇంచార్జ్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని సైబర్ వలలో చిక్కుకోకూడదని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ జిల్లాలో ఉన్న షీ టీమ్ బృందం ప్రభుత్వ విద్య సంస్థలలో ఈవ్ టీజింగ్‌పై రక్షణ కొరకు షీ టీమ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని వేధింపులకైనా గురి అవుతున్న బాలికలైన, మహిళలైన షీ టీమ్స్‌ను వినియోగించుకోవాలని మహిళలు, బాలికలు నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేసి వేధింపుల నుండి బయటపడండి ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు అమ్మాయిలు స్కూల్‌లో సేఫ్‌గా ఉన్నప్పటికీ ఎక్కడైనా మగవారి ద్వారా వేధింపులకు గురి అయితే వెంటనే షీ టీమ్ నెంబర్ 8712657676 కు లేదా100 నంబర్‌కు ఫోన్ చేసి మీ సమస్యను అధిగమించవచ్చున్నారు. సమాజంలో అన్ని వయ సుల బాలికలు, మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి అని మీరంతా అప్రమత్తంగా ధైర్యంగా ఉండాలన్నారు. పిల్లల రక్షణ సంరక్షణ గురించి వివరించారు. చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ ప్రమీల మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగిన 112 లేదా 100 టోల్ ఫ్రీ నెంబర్‌కి తెలపాలన్నారు. ఆపదలో రక్షించేవారు ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉన్నారని తెలిపారు. సఖి కో-ఆర్డినేటర్ సునీత మాట్లాడుతూ విద్యార్థులకి వివిధ చట్టాల పైన అవగాహన కల్పిస్తూ సఖి కేంద్రం 24/7 మహిళల కోసం పనిచేస్తుందన్నారు. సఖి కేంద్రం ద్వారా కౌన్సిలింగ్ పోలీస్ సహాయం న్యాయ సలహాలు వైద్య సేవలు అవసరం ఉన్న బాధిత మహిళలకు తాత్కాలిక వసతి ఇస్తారన్నారు. జిల్లాలో హింసకులోనవ్వుతున్న మహిళలు ఎవరైనా ఉంటే నాగర్‌కర్నూల్‌లో కొల్లాపూర్ క్రాస్ రోడ్‌లో ఉన్న ఈ ఆఫీస్‌ని సంప్రదించవచ్చుని 9951940181 నెంబర్‌కు కూడా ఫోన్ చేసి సలహాలు తీసుకోవచ్చుని తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపల్ జోష్న, ఉపాధ్యాయ బృందం షీ టీమ్ మెంబర్ వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ నాయక్, ఏహెచ్‌టీయూ శ్రీను, మహమ్మద్, జమాలుద్దీన్‌లు పాల్గొన్నారు.

25 లక్షలతో ప్రధాన కాలువ పనులు ప్రారంభం



నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని రాకొండ గ్రామంలో చాలా సంవత్సరాలుగా కాల్వ మరమ్మతులు లేక ఇళ్లలోకి నీరు చేరి పరిసర ప్రజలు ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి కాల్వ మరమ్మత్తుల కోసం సీడీఎఫ్ నిధుల నుంచి 25 లక్షల రూపాయల మంజూరు చేసినట్లు బీఆర్ఎస్ మం డల యువజన విభాగం అధ్యక్షులు పర్వతాలు తెలిపారు. శుక్రవారం ప్రధాన కాలువ మరమ్మ త్తు పనులను వారు గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని మామిళ్లపల్లి రోడ్డులో ఉన్న ప్రధాన కాలువ పూడుకుపోయి వర్షాకాలంలో ప్రధాన కాలువ ద్వారా డ్రైనేజీ నీరంతా ఇళ్లలోకి వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి వివరించగా వెంటనే నిధులు మంజూరు చేశారని దీంతో సమస్య తీరనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి గ్రామ ప్రజలు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కేసీఆర్‌ను గద్దె దించుతాం : జూపల్లి



కొల్లాపూర్ : కేసీఆర్‌ను గద్దె దించుతామని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని సోమశిల గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శుక్రవారం సోమశిల గ్రామంలో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రతి గడపకు వెళ్లి తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు అవకాశం కల్పించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలపై, గతంలో మంత్రిగా ఉన్నప్పుడు సోమశిల దేవస్థానాని, అదే విధంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు ఏక కాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ. రూ.500లకే గ్యాస్ సిలిండర్, రూ.4వేలు పెన్షన్, ఇల్లు లేని ప్రతి పేద వాడికి రూ.5లక్షల ఆర్థిక సహాయం, రూ.2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు, పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ప్రజలు తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చి తెలంగాణ ఇచ్చిన తల్లిగా సోనియమ్మ రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సోమశిల గ్రామ సర్పంచ్, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ మండల, సోమశిల గ్రామ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమేశ్వర స్వామిని దర్శించుకున్న జూపల్లి

కొల్లాపూర్ మండల పరిధిలోని సోమశిల శ్రీశ్రీశ్రీ లలితా సోమేశ్వర స్వామిని కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శించుకున్నారు. స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సోమశిల గ్రామ సర్పంచ్ మద్దిలేటి, గ్రామ ప్రజలు ఆయనకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు ఉన్నారు.

14న 'మేరా భారత్' సామూహిక ప్రతిజ్ఞ



కందనూలు : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఆగస్టు 14న 'మేరా భారత్' పేరుతో సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు ఒక ప్రకటన లో తెలిపారు. మువ్వన్నెల జాతీయ పతాకంలోని అశోక ధర్మ చక్రంలో ఉండే 24 రేఖల్లో ఒక్కో రేఖ ఒక నైతిక విలువను బోధిస్తుందని ప్రేమ, ధైర్యం, సహనం, శాంతి, కరుణ, మంచి, విశ్వాసం, హుందాతనం, సంయమనం, లాభాపేక్ష లేకపోవడం, త్యాగనిరతి, నిజా యితీ, కచ్చితత్వం, న్యాయం, దయ తదితర గుణాలను ఆ రేఖలు సూచిస్తాయని తెలిపారు. వాటిని ప్రతి పౌరుడు ఆచరించి దేశభక్తి సమాజంపై ప్రేమ కలిగి ఉండాలనేది ప్రధాన సారాంశం. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో ఉదయం 9గంటల నుంచి 10గంటల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించాలని డీఈవో కోరారు.

గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



అచ్చంపేట రూరల్ : మండల పరిధిలోని కొర్ర తండా గ్రామపంచాయతీ భవనాన్ని శుక్రవారం అచ్చంపేట జడ్పీటీసీ మంత్ర నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం ప్రతి పంచాయతీకి పక్కా భవనం ఉండాలనే లక్ష్యంతో పక్క భవనాలు మంజూరు చేశారన్నారు. కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు ప్రభుత్వం పంచాయతీ భవనం కొరకు రూ.20లక్షలు మంజూరు చేయడం స్థానిక సంస్థలకు ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి రుజువు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొర్ర జయరాం నాయక్, పంచాయతీరాజ్ ఏఈ సందీప్, సింగిల్ డైరెక్టర్ హనుమంతు, హుణ్య నాయక్, బాల్య, జన్య, బద్రు, గ్రామస్తులు పాల్గొన్నారు

రామ్‌రెడ్డిపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



తెలకపల్లి : మండల పరిధిలోని రామ్‌రెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి రూ.10లక్షల ఎమ్మెల్యే నిధుల నుంచి గ్రామంలోని చింత కృష్ణ ఇంటి నుంచి కొమ్ము పరుశరాములు ఇంటి వరకు సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కే.యాదవ రెడ్డి శుక్రవారం తెలిపారు. సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేముల మంగమ్మ, వెంకటయ్య, కో-ఆప్షన్ నెంబర్ చింత కృష్ణయ్య, వార్డ్ మెంబర్ పాల్గొన్నారు.

'ఊరుపై అవగాహన కలిగి ఉండాలి'



తాడూర్ : ప్రతి ఒక్కరికి ఊరిపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్ అన్నారు. తాడూరు గ్రామంలో శుక్రవారం కేవీకే పాలెం రావెప్ విద్యార్థులు అశ్రిత, అర్షిన్, అర్షియా, స్వాతి, మానస గ్రామపంచాయితీలో గ్రామీణ భాగ్యస్వామ్య విశ్వేశాత్మక సదస్సు నిర్వహించారు. ఇందులో తాడూరు మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఊరుపై, పంటలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రం గా ఉంచుకొని, రోగాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా పంటలు పండించుకునే రైతులు పెస్టిసైడ్స్ ఎక్కువగా వాడకుండా తగు మోతా దులోనే వాడి ఆరోగ్యకరమైన పంటలను పండించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రేణుక, సర్పంచ్ అనుపటి యాద మ్మ, పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

'ఎఫ్ఎల్ఎన్ సమర్థవంతంగా నిర్వహించాలి'



తాడూరు : పాఠశాలలో ఎఫ్ఎన్ ఎల్ సమర్థంగా నిర్వహించాలని ఎంఈ ఓ భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాపకల్, సిరస వాడ, ఐతోల్ హెచ్‌సీ, లచ్చిరాం తండా, ఇంద్రకల్, సీఎస్ పాఠశాలలను మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయులకు సూచనలు, సలహా లు చేశారు. పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ సమర్థవంతంగా నిర్వహించి విద్యార్థులకు న్యూమరసీ, లిటరసీ పెంపొందించా లని కోరారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. అలాగే ప్రతి పాఠశాల యొక్క అన్ని రకాల రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలి

వంగూరు : మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో రామ్‌నగర్ కాలనీకి చెందిన ఇండ్ల స్థలాలను రాజకీయాలకు అతీతంగా ఇవ్వాలని వంగూరు మండల సీపీఐ(ఎం) డిమాండ్ చేశారు. 2006 నుండి 2022 వరకు ఇండ్ల స్థలాలు పేదలకు పంపిణీ చేయాలని ఎన్నో ఉద్యమాలు పోరాటాలు ధర్నాలు చేసి పేదలకు అండగా నిలిచింది సీపీఐ(ఎం) అన్నారు. పార్టీ సభ్యులకు పోరాటాల ఫలితంగా జూలై నెలలో అర్హులైన వారికి ఇండ్ల స్థలాలకు దరఖాస్తులు పెటుకున్నారన్నారు. అవకతవకలు జరిగినట్లయితే తహసీల్దార్ కలెక్టరేట్ కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

నవతెలంగాణ

నారాయణపేట

గద్వాల

4

శనివారం 12 ఆగస్టు 2023



పాలమూరు ఎత్తిపోతల పనులకు శ్రీకారం

- నియోజకవర్గానికి మూడు రెసిడెన్షియల్ స్కూల్స్
- 12 చెక్ డ్యాములు మంజూరు
- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



కోస్గి : పాలమూరు ఎత్తిపోతల పథకానికి అడ్డంకులు తొలగిన నేపథ్యంలో కాలువల ద్వారా కొడంగల్ నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి తీరుతామని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని మేకల రాజేష్ ఫామ్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు నీరందించేందుకు కానుకుర్తి రిజర్వాయర్‌ను చేపట్టడంతో లక్ష 49 వేల ఎకరాలకు నీరు అందనుందని , ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. దీంతో 400 చెరువులు, కుంటలు నింపుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే 22 కోట్లతో ఆరు చెక్ డాములు పూర్తి చేసుకున్నామని,రూ. 50 కోట్లతో మరో 12 చెక్ డ్యామ్ మంజూరయ్యాయని, త్వరలో టెండర్లను పూర్తి చేసి పనులను ప్రారంభిస్తామన్నారు. ఐదు కోట్లతో మద్దూరులో ఎస్సీ రెసిడెన్షియల్ స్కూలు, ఐదు కోట్లతో బొమ్రాస్ పేటలో బీసీ రెసిడెన్షియల్ స్కూలు, ఐదు కోట్లతో కొడంగల్‌లో మైనారిటీ రెసిడెన్సి స్కూల్స్ మంజూరయ్యాయని తెలిపారు. త్వరలో టెండర్ పిలిచి ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కోస్గి మున్సిపాలిటీకి రూ.10 కోట్లు మంజూరు కానున్నాయని వీటితో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని అన్నారు. 6-30 కోట్లతో సయ్యద్ పహాడ్ దర్గా నుంచి ఏ బీ కే ఫంక్షన్ హాల్ వరకు చేపట్టిన రోడ్డు వైపు పనులు రెండు నెలల్లో పూర్తవుతాయని, నెల రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రి పనులు సైతం పూర్త కానున్నాయని తెలిపారు. వీటిని మంత్రి హరీష్ రావు చే ప్రారంభించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మేకల శిరీష రాజేష్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ శాసం రామకృష్ణ, జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ మధుకర్ రావు, వాయిస్ ఎంపీపీ సాయిలు, పీఏసీఎస్ ఛైర్మన్ భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ప్రసాద్, కౌన్సిలర్ జనార్ధన్, మాజీ ఎంపీటీసీ హనుమంతు, వెంకట్ నర్సిములు, వెంకటయ్య, పోషప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే



ఊట్కూర్ : ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సమస్తపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి శంకర్‌కు బీసీబంధు కింద మంజూరైన లక్ష రూపాయల చెక్కును మక్తల్ ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గతతొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకుని వచ్చి అమలు చేయడంలో ముందు ఉందని పేర్కొన్నారు. అనేక సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసి ప్రగతిని సాధించడంలో ముందుందన్నారు . ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి , వైఫ్ ఎంపీపీ ఎల్లా గౌడ్, చిన్న పొర్ల గ్రామ ఎంపీటీసీ రవి ప్రసాద్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి కృషి : సర్పంచ్



ఊట్కూర్ : ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మల్లేపల్లి సర్పంచ్ మాణిక్యమ్మ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింగప్ప అన్నారు.శుక్రవారం మండలంలోని మల్లెపల్లి గ్రామం యూ పీ ఎస్ పాఠశాలలో సర్పంచ్ మాణిక్యమ్మ చేతుల మీదుగా విద్యార్థులకు ఉచిత యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు రెండు జతల యూనిఫాం, ప్రతిరోజు మధ్యాహ్న భోజనంలో పౌష్టికా హారం అందించడంతో పాటు వారంలో మూడు రోజులు రాగిజావ అందించడం జరుగుతున్నదని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా రోజూ పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు చెప్పేటటువంటి విషయాలను శ్రద్ధగా విని వాటిని ఇంటిదగ్గర కూడా అభ్యాసం చేస్తే ప్రైవేట్ పాఠశాలలను మించిన అభివృద్ధి మన ప్రభుత్వ పాఠశాలల్లో కనిపిస్తుందని అన్నారు. ఆ విధంగా విద్యార్థులుఇష్టంగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ రాజశేఖర్‌గౌడ్ , ఉపాధ్యాయులు కృష్ణ , వసుంధర, స్రవంతి, ఆదామ్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు..



ఊట్కూర్ : మండలంలోని మొద్దుంపూర్‌లో శుక్రవారం కర్రెమ్మమాత బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కర్రెమ్మకు తమ తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సంవత్సరం గ్రామస్తులతో పాటు ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు భక్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా మేరీ మట్టి.. మేరీ దేశ్

ఊట్కూర్ : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ భవనం వద్ద మేరీ మట్టి.. మేరీ దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌రెడ్డి రిటైర్మెంట్ టీచర్లకు ఘనంగా సన్మానించారు. అనంతరం 75వ వజ్రోత్సవాల సందర్భంగా 75 మొక్కలు నాటి పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం 75 మొక్కల శిలాఫలకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ , ఉప సర్పంచ్ , వార్డ్ మెంబర్లు, గ్రామ స్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిక ..



జోగులాంబ గద్వాల : గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలంలోని అమరవాయి గ్రామ బీజేపీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కురువ లక్ష్మన్న, ఏకే సాగర్ రెడ్డి, ఏకే వెంకట్రామ్ రెడ్డి, నడిపి నర్సన్, కృష్ణ , మేకల గోకరన్న తదితరులు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి , పీఏసీఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, రైతు బంధు సమితి మండలం అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, పాల్వాయి సర్పంచ్ శివరాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సీతారాం రెడ్డి, తూం కృష్టారెడ్డి, అజయ్, నరసింహారెడ్డి, డీలర్ తిమ్మారెడ్డి, పాండురంగారెడ్డి, భగీరథ వంశీ, చిన్నయ్య జాన్ తిమ్మప్ప,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మహేష్, బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- సీపీ(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీ(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో వీవీ నరసింహా అధ్యక్షతన పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశం సీపీ(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, రాష్ట్ర నాయకులు ఎం.వీ రమణ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హిందూ, ముస్లిం, మైనార్టీల మధ్య మత ఘర్షణలు పెట్టే విధంగా చేస్తోందని, మతోన్మాద విధానాల అమలు చేస్తున్న బీజేపీని అధికారంలోకి రాకుండా చూడడమే కమ్యూనిస్టుల లక్ష్యమని పేర్కొన్నారు. మణి పూర్‌లో కుక్కీలు, నాగాలు మైథిల్లా మధ్య ఘర్షణలు పెట్టి ఆ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. తెలంగాణ, కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో ఆ రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరించకుండా గవర్నర్లను అడ్డం పెట్టుకొని బీజేపీ విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను తొలగించి ఎనిమిది గంటల పని విధానం రద్దు చేసేందుకు ప్రయత్నిస్తుందని, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతులకు మనుగడ లేకుండా చేయబోతుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం మహిళలపై దాడులు అత్యాచారాలు ఎక్కువై రక్షణ లేకుండా పోతుందని అన్నారు.భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేస్తుందని, బీజేపీ అధికారంలోకి తమ రాజకీయ లబ్ధి కొరకు ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొట్టి జాతీయ భావాల పేరుతో విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తుందని, దీని మాటన దేశంలో ఉన్న వనరుల సంపదను దేశీయ, స్వదేశీయ కార్పొరేట్ శక్తుల కట్టబెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక



నిరుద్యోగుల సంఖ్య పెరిగిందని, స్విస్ బ్యాంక్ నుంచి నల్లధనం తీసుకురావడంవడంలో విఫలమైందని విమర్శించారు. ప్రపంచంలో ఉన్న 100 శాతం మహిళల్లో మన దేశంలోనే 50 శాతం మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని అన్నారు. జిల్లాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని జిల్లా కార్యదర్శి ఏ.వెంకట స్వామి కోరారు.

పేదలకు వరం 'కళ్యాణలక్ష్మీ' : ఎమ్మెల్యే



అయిజ : పేదలకు వరం కళ్యాణలక్ష్మీ అని అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్.వీ.ఎం.అబ్రహం అన్నారు. శుక్రవారంమండలం, మున్సిపాల్టీ పరిధిలో 124మంది లబ్దిదారులకు తహసీల్దార్ కార్యాల యంలో రూ. 12,414,384/- కోట్లకు సంబంధించి కళ్యాణలక్ష్మీ ,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలను అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని అన్నారు. పేదల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని.. .ఇందులో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు సొంత మేనమామగా, అన్నగా ఎంతో మంది పేద కుటు ంబాలకు పెండ్లిళ్ల భారాన్ని తగ్గిస్తున్నారని అన్నారు. ఆడబిడ్డ వివాహానికి ఆర్థికంగా ఆదుకొని ప్రభుత్వం అండగా నిలుస్తున్న దని అన్నారు. ప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా రూ.1,00,116 /- ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ సర్కార్ అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఇలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వాలు కూడా అమలు చేయలేదని...కేవలం టీఆర్ఎస్ సర్కార్ మాత్రమే అమలు చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం, కేసీఆర్ కిట్ మొదలుకొని ఆడపిల్ల పెండ్లి చేసేవరకు ఇంట్లో పెద్దన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు అండగా కేసీఆర్ నిలిచారని అన్నారు. ఈ పథకాలతో రాష్ట్ర వ్యాప్తంగా వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్ కే దక్కుతున్నదని అన్నారు. కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ పథకాలు అమల్లోకి వచ్చిన తర్వాత బాల్యవివాహాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు బీ ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల సామాగ్రీ నిల్వ కేంద్రాల పరిశీలన

జోగులాంబ గద్వాల : రానున్న ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ , ఎన్నికల సామాగ్రి కేంద్రాలను ఏర్పాటు చేయుటకు అనువైన భవనాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం అదనపు కలెక్టర్ లతో కలిసి పరిశీలించారు. త్వరలో జరిగే శాసనసభ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి ఈవీఎంలు, వీవీ ప్యాట్లు పంపిణీ, నిలువ చేయుటకు గాను అనువైన భవనాలను పరిశీలించారు. గద్వాల పట్టణ సమీపంలోని ప్రియదర్శిని మహిళ డిగ్రీ కళాశాల, పీజీ కళాశాల, పీజీ హాస్టల్, మార్కెట్ యార్డ్, వీరాపురం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జమ్మిచేడ్ దగ్గర ఉన్న , ఎస్ ఆర్ విద్యానికేతన్ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి రూమ్‌లు , హాల్స్, అన్ని పరిశీలించి భద్రత తదితర వసతులపై అక్కడి అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, తహసీల్దార్ నరేందర్ , సంపత్ కుమార్, లక్ష్మీనారాయణ , రాము , అధికారులు ఉన్నారు.

పైప్‌లైన్ మరమ్మతుల పనుల పరిశీలన



అలంపూర్ : పట్టణంలోని గాంధీచౌక్ నుంచి తెలంగాణ టూరిజం వరకు నిర్వహిస్తున్న డివైడర్ విత్ సెంట్రల్ లైటింగ్ పనుల్లో భాగంగా మిషన్ భగీరథ పైపులు పగలడంతో వాటికి శుక్రవారం మర మ్మతులు నిర్వహించారు. ఈ పనులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనోరమ వెంక టేష్, కమిషనర్ నిత్యానంద్ పరిశీలించారు. మరమ్మతు పనులు నాణ్యతగా నిర్వహించాలని, భవిష్యత్తులో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు సుదర్శన్ గౌడ్, ఇంజినీర్ రాజశేఖర్, కాంట్రాక్టర్లు శేఖర్ రెడ్డి, మురళీధర్ రెడ్డీ, జయలక్ష్మీ , లక్ష్మిదేవమ్మ, సుస్మా అల్లబకస్, పెద్దమక్తర్, దేవరాజు, మున్సిపల్ సిబ్బంది నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే..



వెల్దండ : పెండింగ్‌లో ఉన్న పనులన్నీ ప్రజాప్రతినిధులు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే ప్రతి పనిని ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల సమన్వయంతో ప్రజా ప్రతినిధులు ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులపై సమీక్ష నిర్వహించారు. కంతోనిపల్లి , రాచూరు గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం కావాలని సర్పంచ్ రామకృష్ణ , రాచూర్ ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య కోరారు. తండా స్మశాన వాటికకు రోడ్డు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ కవిత కోరారు. గ్రామ అభివృద్ధికి అధికారులు సహకరించడం లేదని సర్పంచ్ వెంకటమ్మ అన్నారు. వెంటనే సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ కోరారు. గ్రామంలో పల్లె దవాఖాన అవసరం ఉందన్నారు. కుదురుల బిల్లులు రావడంలేదని వెంటనే వచ్చేలా చూడాలని సద దృష్టికి తీసుకొచ్చారు. మండలంలో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతున్న గ్రామపంచాయతీ భూములు తీయడం లేదని ఎంపీటీసీ మోతిలాల్ , చక్రవర్తి సభ దృష్టికి తీసుకొచ్చారు. షే స్టోర్ వ్యాపారులు అధికారుల సైతం బెదిరిస్తున్నారని అధికారులు ఏం చేయలేకపోతున్నారని మాట్లాడారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ ని పిలిచి అధికారుల సమన్వయంతో జీపీ లేవట్ల సమగ్ర సమాచారం తీసుకోవాలని సూచించారు. తిమినంపల్లి గ్రామంలో ఆసరా పెన్షన్ అందించే విధంగా చొరవ చూపాలని గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి సభలో కోరారు. సోలార్ కంపెనీ వారు గ్రామపంచాయతీ కట్టాల్సిన టాక్స్ కట్టడం లేదని రాచూరు ఎంపిటిసి గుత్తి వెంకటయ్య సభదృష్టికి తీసుకువచ్చారు. హైదరాబాద్ శ్రీశైలం రోడ్ నుంచి విద్యుత్ కార్యాలయం వరకు సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని సర్పంచ్ భూపతిరెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు , గ్రామంలో మరో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ జ్యోతి సభను కోరారు. గత ఎనిమిది నెలలుగా గ్రామపంచాయతీలను నిధులు లేవని సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని గ్రామపంచాయతీ నిధులు విడుదల అయ్యే విధంగా ఎమ్మెల్యే చొరవ చూపాలని సర్పంచ్ భూపతిరెడ్డి మండల సర్పంచుల పక్షాన కోరారు. నగరంలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. చెరుకూరు గ్రామ పరిధిలో ఉన్న ల్యాండ్ ఆక్టివేషన్ సమస్యను పరిష్కరించి చివరి ఆయకట్టుకు నిరం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన గాయకులు గద్దర్ , సాయి చందు మృతికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ , వైస్ ఎంపీపీ శాంతి, ఎంపీడీవో శ్రీనివాస్ ,తహసీల్దార్ రవికుమార్ , అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయ్ , డిప్యూటీ దుర్గాప్రసాద్, ఏవో మంజుల, డాక్టర్ స్వరూప, ఎంపీఓ సునీత, ఎంపీటీసీలు మోతీలాల్ నాయక్, రాములు ,వెంకటయ్య, సర్పంచులు రేవతి, అంజయ్య ,శ్రీను నాయక్ ,బీరయ్య, రామకృష్ణ ,రామచంద్రారెడ్డి, కోఆప్షన్ హలీం తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని బోర్‌కు మరమ్మతులు చేపట్టారు. శుక్రారం బీఆర్ఎస్ నేత వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి పూజలు చేసి ప్రారంభించారు. దీంతో కళాశాల విద్యార్థి, విద్యార్థినులు, అధ్యాపక బృందం సంతోషం వ్యక్తం చేశారు. ఉట్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోర్ మరమ్మతుల నిమిత్తం రూ.25వేలతో కేబుల్ వైరు, తదితర సామాగ్రి మక్తల్ బీఆర్ఎస్ నేత బీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి , వీజెఆర్ ఫౌండేషన్ వాలం టీర్‌లతో కళాశాల అధ్యాపక బృందానికి అందించిన విషయం పాఠకులకు విదితమే. తమ కళాశాలకు నీటి సమస్య తీరిందని ఈ సందర్భంగా అధ్యాపక బృందం పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్‌చాంబర్‌లో అధ్యాపకులు వర్కటంకి కళా శాలలో నెలకొన్న సమస్యలపై వివరించారు. వెంటనే ఆయన స్పందిస్తూ త్వరలో పాఠశాల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భ ంగా కళాశాల అధ్యాపకులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంబాజీ, అధ్యాపకులు సత్యనారాయణ,బసయ్య, మంజునాథ్ ,కల్పన, అశోక్ ,మహేష్, ప్రసన్న, సుమతి, వీజేఆర్ వాలంటీర్స్ మహిబుబ్, మహేశ్వర్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో తీరిన నీటి ఎద్దడి..

మూడోసారి బీఆర్ఎస్‌దే అధికారం : ఎమ్మెల్యే



వెల్దండ : రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ 100 సీట్లు గెలుపొంది మూడోసారి అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కూర్చుంటారని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే.. నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం అందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం నిర్ణయమే శిరోదార్యం అని , పార్టీ నిర్ణయానికి ఎల్లవేళలా కట్టుబడి ఉండి పనిచేసే క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ ప్రజానీకానికి కావలసిన సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్విరామ పోరాటం సున్నారన్నారు. ఈ సమావేశంలోఎంపిపి విజయ , శాంతి , వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి , దార్ల కుమార్ తదితులున్నారు.

'గృహలక్ష్మి'కి దరఖాస్తు చేసుకోండి

ఉండవల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఇంటి స్థలం ఉండి ఇంటి నిర్మాణం కోసం రూ. 3 లక్షలు మంజూరు కోసం అర్హులు మండల అభి వృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తుల సమర్పించాలని మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలఅభివృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తుల సమర్పించాలని ఆదేశాలు రావడంతో అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారని పేర్కొన్నారు. శుక్రవారం 297 దరఖాస్తులు వచ్చినట్లు మండల అభివృద్ధి అధికారి తెలిపారు.

పాలాభిషేకం..

వెల్దండ : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు రావడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి వెల్దండ మండల కేంద్రంలో శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. సందర్భంగా హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై కేసీఆర్ చిత్రపటం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ విజయ, వైస్ ఎంపీపీ శాంతి, వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి , దార్ల కుమార్ , జైపాల్ నాయక్ గోపాల్ నాయక్, మండల నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ముగ్గురి రిమాండ్

ఊరుకొండ : మైనర్ బాలికను శారీరకంగా లొంగదీసుకొని గర్భవతికి కారణమైన ముగ్గురు యువకులు జెల్లా వరుణ్, మాడ్గుల శ్రీకాంత్, మాడ్గుల నవీన్ లను శుక్రవారం సీఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి కల్వకుర్తి కోర్టులో హాజరు పరుచగా.. మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఊరుకొండ ఎస్సై డీ.లెనిన్ తెలిపారు.